

నేడు మంత్రి
సత్య కుమార్
యర్రగొండ
పాలెం రాక

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 11 బుధవారం సంపుటి : 28 సంచిక : 290

# ల్యాండ్ గ్రాబింగ్ చట్టంతో కబ్జాదారుల భరతం పడతాం



## - శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 10):

ల్యాండ్ గ్రాబింగ్ చట్టంతో కబ్జాదారుల భరతం పడతామని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు.మంగళవారం మండలంలోని కోలభీమునిపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని ఎక్కడ చూసినా భూకబ్జాలు దోపిడీలు పెరిగిపోయాయని, ప్రజలను భయాందోళనకు గురిచేసి భూములను వైసీపీ నాయకులు కబ్జాలు చేసి దోచుకున్నారని దాని నివారించడానికి మన తెలుగుదేశం ప్రభుత్వంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కి సుమారు 78 వేల మంది రెవిన్యూ సమస్యలతో అర్జీలు ఇచ్చారని ఇది పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారని అన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ద్వారా గత ఐదు సంవత్సరాల్లో భూకబ్జాలకు పాల్పడిన వారి భరతం పడతామని ఈ చట్టంలో నిందితులుగా తేలితే కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. అందువలన ప్రతి గ్రామంలో తండోప తండాలుగా ప్రజలు అర్జీలు ఇస్తున్నారని 2లో

## మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు అనుచరుల దాడి



(అగ్ని ప్రతినిధి,హైదరాబాద్)

మంచు ఫ్యామిలీ రచ్చ రోడ్డు కెక్కింది.. తాజాగా జల్ పల్లి లోని మోహన్ బాబు ఇంటికి మంచు మనోజ్ దంపతులు చేరుకున్నారు. మంచు మనోజ్ వాహనాన్ని గేట్ దగ్గరే బౌన్సర్లు ఆపేశారు. అనంతరం లోపలి వెళ్లిన మీడియా పై మోహన్ బాబు,అతని అనుచరులు దాడి చేశారు.మీడియా పై మోహన్ బాబు అరాచకం సృష్టించారు. మీడియా ప్రతినిధి పై మోహన్ బాబు దాడి చేశారు.జల్ పల్లి లోని మంచు టౌన్ దగ్గర మంచు మనోజ్ హంగామా చేశారు.లోపల ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి వెళ్లిన మీడియా ప్రతినిధుల పై మోహన్ బాబు దాడి చేశారు. మీడియా ప్రతినిధుల మైక్ లాక్కొని మీడియాపై దాడి చేశారు.ఈ దాడిలో పలువురికి గాయాలు అయ్యాయి.కోపాన్ని ఆపుకోలేక మీడియా ప్రతినిధులపై దారుణంగా దాడి చేశారు.మోహన్ బాబుపై మనోజ్ అలాగే మనోజ్ పై మోహన్ బాబు ఒకరి పై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. తన భార్య పిల్లల పై దాడి చేశారని మనోజ్ ఆరోపిస్తున్నారు. 2లో

## నేడు ఎన్యూజే జాతీయ కార్యవర్గ సమావేశాలు



(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

దేశంలో దశాబ్దాలుగా పాత్రికేయుల సంక్షేమం కోసం పనిచేస్తున్న నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమావేశాలు నేడు విజయవాడలో జరగనున్నాయి.ఎన్ యు జే కి అనుబంధంగా రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) వీటిని నిర్వహిస్తుందని రాష్ట్రఅధ్యక్షుడు ఎండి వి ఎస్ ఆర్ పున్నంరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. యుగంధర్ రెడ్డి లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 11 వ తేదీ ఉదయం 10:30 గంటలకు విజయవాడ కనకదుర్గమ్మ వారధి పక్కనే ఉన్న విజయవాడ క్లబ్ లో జరిగే ఈ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కే రఘు రామకృష్ణంరాజు ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కే పార్థసారథి ప్రధాన ఉపన్యాసం చేస్తారని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి,రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , బిజెపి పక్ష నేత 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
11 బుధవారం , డిసెంబర్ 2024

## నేడు మంత్రి సత్య కుమార్ యర్రగొండపాలెం రాక

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 10):మండలం లోని కొలుకుల గ్రామం లో బుధవారం శ్రీ హరి హర సేవాసమితి చారిటబుల్ ట్రస్ట్ శంకుస్థాపన మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రానున్నారని యర్రగొండపాలెం బీజేపీ నాయకులు తెలిపారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఎనుమల నాగేశ్వరావు కోరారు. నియోజక వర్గంలోని మండల,జిల్లా,రాష్ట్ర ఇలా వివిధ మోర్చా బాధ్యతలు కలిగిన వారు ఈ కార్యక్రమానికి తప్పక హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. కొలుకుల గ్రామంలో మంత్రి పర్యటన దృష్ట్యా భూమి పూజ స్థలాన్ని విశ్వ హిందూ పరిషత్ జాతీయ సభ్యులు చైర్మన్ శ్రీహరి హర సేవా సమితి కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జాతీయ నాయకులు యక్కలి రాఘవులు, ఎర్రగొండపాలెంమండల అధ్యక్షుడు మాదాల సూర్యనారాయణ, సీనియర్ నాయకులు ఆతుకూరి రామయ్య, బిజెపి టౌన్ అధ్యక్షులు శ్రీరాములు పాల్గొననున్నారు.

## ల్యాండ్ గ్రాబింగ్ చట్టంతో కబ్జాదారుల భరతం పడతాం


మొదటి పేజీ తరువాయి

వాటిని తగు పరిశీలన జరిపి త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ప్రజలు ఏ రెవెన్యూ సమస్య ఉన్న ఈ రెవెన్యూ సదస్సులో తమ అర్జీలను ఇవ్వాలని కోరారు. త్వరలోనే ప్రజలకు నూతన రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చిరంజీవి,రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఎన్యూజే జాతీయ కార్యవర్గ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

పి విష్ణుకుమార్ రాజులు అతిథులుగా హాజరుకానున్నారు. రాష్ట్ర ఎన్జీవో నేత ఏ విద్యాసాగర్, ఎన్ యూ జే అధ్యక్షులు రాస్ బిహారి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ తివారీ కోశాధికారి అరవింద్ సింగ్, జాతీయ ఉపాధ్యక్షులు శివకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. దేశవ్యాప్తంగా 20కి పైగా రాష్ట్రాల నుంచి ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరై దేశవ్యాప్తంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి తీర్మానాలు చేస్తారని తెలిపారు. మంగళవారం రాత్రి కే జాతీయ నాయకులు విజయవాడ కు చేరుకున్నారు.




## సమర్ధవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్ తోనే భవిష్యత్తు


- కిట్స్ కరస్పాండెంట్ క్రిష్ణ చైతన్య




అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 10):

విద్యార్థులు సమర్ధవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్ తోనే భవిష్యత్తు కార్యాచరణ ఏర్పాటు చేసుకోవచ్చు అని కిట్స్ కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య అన్నారు. స్థానిక కిట్స్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంజినీరింగ్ క్లాస్ రూమ్‌లో బోధనా వ్యూహాలు, సమర్ధవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలపై సెమినార్, విజయానికి రోడ్ మ్యాప్ పై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్, సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ ఎస్ కే సలీం బాబు ఐఐఐటీ నూజివీడు పాల్గొన్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం గురించి మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయునిగా క్లాస్ రూమ్ లో మనం ఏ విధంగా వ్యవహరించాలి, విద్యార్థినీ విద్యార్థులకు మనకు ఉన్న సంబంధం గురించి, మనం బోధించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మనం బోధించే విధి విధానం, మనం బోధించే ప్రతి విషయం కూడా విద్యార్థిని విద్యార్థులకు ఏ విధంగా అందుతుంది, అలానే మనం ఉపాధ్యాయ వృత్తిలో ఏ విధంగా నడుచుకోవాలి గురించి వివరించారు. ఈ సమర్ధవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలపై సెమినార్ కు రిసోర్స్ పర్సన్ గా పూణే స్కూల్ ఆఫ్ బిజినెస్ డాక్టర్ పి వై నవీన్ పాల్గొన్నారు. ఈ సెమినార్ నిమిత్తం మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి కూడా కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించాలని, మనం ఏదైనా జాబ్ గురించి ఆలోచించాలంటే ముందు మనకి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలని, ఈ కాలంలో కమ్యూనికేషన్ స్కిల్స్ లేనిది ఎటువంటి జాబ్ మనం సాధించలేము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్,వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పిమనోహర్, పి. హరిత, జి. వెంకటేశ్వర్లు ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## ఆర్ కృష్ణయ్య..బీద మస్తాన్ రావు లకు శుభాకంక్షాలు తెలిపిన అరుణ్ కుమార్

అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 10): మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్,తెలుగు దేశం పార్టీ తరపున (పెద్దల ) రాజ్యసభకు మంగళవారం నామినేషన్ వేసిన బీదమస్తాన్ రావు,ఆర్ కృష్ణయ్య లకు కూటమి ప్రభుత్వం తరపున శుభాకంక్షలు తెలియజేశారు. గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ ఈ గొప్ప అవకాశాన్ని కలుగజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి,పవన్ కళ్యాణ్ కి, బీజేపీ పెద్దల కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అంతటి మంచి మనిషి, సౌమ్యుడు, ఆపన్నులకు అండగ నిలిచే గుణం ,తలలో నాలుకలా అందరినీ ఆదరించే మనస్తత్వం ఉన్న ఆర్ కృష్ణయ్య కు,బీద మస్తాన్ రావులకు బొకే ,శాలువా తో గిద్దలూరు మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ సన్మానించారు. సీనియర్ రాజకీయవేత్త ఈ అవకాశం రావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు అరుణ్ యాదవ్ తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రాజ్యసభ నామినేషన్ అభ్యర్థులకు ఎమ్మెల్యేల అభినందనలు



అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్10): విజయవాడ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ తరపున రాజ్యసభ సభ్యులుగా ఎంపికై నామినేషన్లు వేస్తున్న సందర్భంగా బీద మస్తాన్ రావు, సానా సతీష్ లను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిలు పలువురు మంత్రులతో కలిసి అభినందనలు తెలిపారు. పెద్దల సభలో మన ప్రాంత వాణి వినిపించి ఈ ప్రాంత ప్రజలకు అండగా ఉండాలని ఆకాంక్షించారు.

## నికరంపల్లి, పెద్దనాగులవరంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం




అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్10):

మంగళవారం మండలంలోని నికరంపల్లి, పెద్దనాగులవరం గ్రామాల యందు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పంటను రైతులతో కలిసి పరిశీలించి, కత్తెర పురుగును గమనించడం జరిగింది. దాని నివారణకు ఇమామేక్టిన్ బెంజోయెట్ 100 గ్రాములు, లేదా క్లోరాన్ ట్రినిపోల్ 60 మి. లీ ఒక ఎకరమునకు పిచికారీ చేసుకోవాలని వివరించారు. తదుపరి నికరంపల్లి, పెద్ద నాగులవరం గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించి రబీ సీజన్ 2024-25 యందు రైతలు వేసిన అన్ని పంటలను రైతుసేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేపించుకోవలని తెలిపారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా శనగ, మిరప, మొక్కజొన్న, జొన్న,మినుము,మిరప పంటలను సాగు చేసిన రైతులు బీమా చేయించుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏ పి యం ఐ పి ఓబయ్య, నికరంపల్లి, పెద్దనాగులవరం వీ.ఏ.ఏ లు గణేష్ సాగర్, నవ్యభారతి, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన




అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్10): సేఫ్ ఇండియా రోడ్ సేఫ్టీ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం ఎస్ ఐ రాజమోహన్, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు నివరించడానికి ,ట్రాఫిక్ రూల్స్ ను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి అవగాహనా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్.ఐ. సురేంద్ర , ప్రిన్సిపాల్ అది నారాయణ, డీన్ శ్రీనివాసులు, ఏ ఓ. కృష్ణ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమంతరాయునిపల్లి ,నల్లగుంట్లలో పొలం పిలుస్తోంది




అగ్నిన్యూస్,కొమరోలు(డిసెంబర్10):హనుమంతరాయునిపల్లి ,నల్లగుంట్లలో మంగళవారం మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు స్వతహాగా వారే పంట భీమా కి రైతు వాటా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఈ సీజన్ లో ప్రకాశం జిల్లా లో శనగ, మినుము, వరి, జొన్న, మొక్క జొన్న, ఎండు మిరప మొదలైన పంటలు పంటల బీమా పథకం కింద వర్తిస్థాయని తెలిపారు పంట భీమా శనగ, జొన్న, మొక్క జొన్న, ఎండు మిరప, మినుములు పంటలకు 15.12.2024 వరకు వరి పంట కి 31.12.2024 వరకు గడువు తేదీ అని తెలిపారు. పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకాలు, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని దగ్గర లోని మీ-సేవ, సీఎస్సిసెంటర్, బ్యాంక్ లు మొదలైన చోట పంట భీమా కి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పై పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు. శనగ పంట కి ఎకరాకి రూ.368, మినుములు కి రూ.103, జొన్న కి రూ. 60, మొక్క జొన్న కి రూ.105, వరి కి 215, ఎండు మిరప కి రూ.525 ఎకరాకి కట్టి పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిదంగా 2024-25 రబీ సీజన్ కి సంబందించి ఈ-పంట నమోదు కూడా ప్రతి ఒక్క రైతు చేయించుకోవాలని తద్వారా పంటలు ఎప్పుడైనా పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం ఇవ్వడానికి కుదురుతుందని తెలిపారు.గ్రామ సభ అనంతరం కంది, జొన్న మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన గావించి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు, వాటి నివారణ చర్యలు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి.శివరాములు, కె.శ్రీనివాస్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మంగళకుంట లో రెవిన్యూ సదస్సు



అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్20): మండలంలోని మంగళకుంట గ్రామంలో పంచాయితీ కార్యాలయం వద్ద తహసీల్దార్ యూ విజయభాస్కర్ అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించారు.నాతనంపల్లి, కొత్తూరు గ్రామ ప్రజలు రెవిన్యూ సదస్సు లో పాల్గొని అర్జీలను తహసీల్దార్ కు అందజేశారు.టీడీపీ నాయకులు నంబుల లక్ష్మయ్య మంగళకుంట ఇలాకాలో గ్రామానికి సంబందించిన వారు కాకుండా ఎవరెవరో తమ గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించు కున్నారని వాటిపై చర్యలు తీసుకొని వారి పేర్లను తొలగించాలని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.ఎక్కువగా పెన్షన్ కోసం భూమి కోసం దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, వి ఆర్ ఓ మస్తానయ్య, పంచాయితీ కార్యదర్శి పద్మావతి, సచివాలయ సిబ్బంది మస్తాన్ రెడ్డి, మణి కృష్ణ, రవీంద్రారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి టిడిపి నాయకులు గుమ్మా కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల భీమా పథకం కట్టుకోవాలి - ఏఓ శేషిరెడ్డి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 10): మండలం లోని గంగపాలెం , నరసాయపాలెం  గ్రామాల లోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది,మినుము, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. వి. శేషరెడ్డీ మాట్లాడుతూ రబీలో సాగు చేస్తున్న వినుము, శనగ మొక్కజొన్న,జొన్న, మిరప పంటలకు రైతు సోదరులే పంటల బీమా పథకం కింద డబ్బులను మీసేవ కేంద్రాలు లేదా సియస్సి సెంటర్స్ నందు డిసెంబర్ 15 లోపు ప్రీమియం కట్టి నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ పథకం కింద రైతులు చెల్లించవలసిన ప్రీమియం ఎకరానికి మినుము 103/-, శనగ 368/- ,మొక్కజొన్న 105/-,జొన్న 60/-,మిరప 525/- రూపాయిలు చెల్లించాలని క్రాప్ ఇన్సూరెన్స్ కి నమోదు చేసుకునే రైతు సోదరులు తప్పనిసరిగా పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఫోన్ నెంబర్ మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది దగ్గర నుండి పంట నమోదు సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకొని ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని వివరించారు.అలాగే ప్రస్తుతం కంది కల్లె దశలో ఉన్నందున కంది యొక్క చిగుర్లను ఒక అడుగు మేర కత్తిరించవలెనని,ఇలా చేయడం వలన పైరు ఎదుపుగా పెరిగి, కాయ తోచు పురుగును నివారించవని వివరించారు. అదేవిధంగా తప్పనిసరి అయితే మొగ్గ దశలో పురుగు యొక్క గుడ్లను గుర్తించిన వెంటనే 5% వేప నూనె మరియు  క్లోరోపైరీఫాస్ 2.5 ఎంఎల్ లేక క్వినాల్ ఫాస్ 2 ఎంఎల్ ,లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల పురుగులను అరికట్టవచ్చును అని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్. మాల్యాద్రి రెడ్డి ,డి. ధనేశ్వర నాయక్, నరసాయపాలెం సర్పంచ్,ఆయా గ్రామ విఏఏ లు నాగేంద్ర కుమార్ ,మంత్రు నాయక్ , రైతులు పాల్గొన్నారు.

# కౌశల్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన జడ్ పి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి



అగ్ని న్యూస్,మార్కాపురం(డిసెంబర్ 10): విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు వెళ్ళడానికి  కృషి చేస్తే చక్కటి ఫలితాలు వస్తాయని, పట్టుదలతో చదివి జ్ఞానం సంపాదించాలని, జ్ఞానంతో లక్ష్యాలను సాధించాలని ఆ క్రమంలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా ఉపాధ్యాయులు తీర్చి దిద్దాలని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.  అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు కౌశల్ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షకు ఎంపికయిన సందర్భంగా వారిని అభినందిస్తూ మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో  ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడారు. జిల్లా స్థాయిలో ముగ్గురు విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా శతాధిక వత్సరాల  బాలుర ఉన్నత పాఠశాల ఖ్యాతిని మా చిన్నారులు జిల్లా స్థాయిలో చాటి చెప్పడం గర్వకారణమని, వీరిని సమర్థంగా నడిపించి వారు విజయం సాధించేలా తీర్చి దిద్దిన కౌశల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కాళంరాజు వేణుగోపాల్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన అన్నారుచిన్నారులు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీ పరీక్షలలో కూడా చక్కగా రాణించాలని కోరుకున్నారు. పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు యన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏకంగా ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికవడం  సంతోషకరమని,జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి పన్నెండు మంది విద్యార్థులు ఎంపిక అవగా  అందులో ముగ్గురమన పాఠశాల వారు కావడం గర్వకారణమన్నారు.ప్రోగ్రాం కోఆర్డినేటర్ కాళంరాజు వేణుగోపాల్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతుల నుండి ఐదుగురు విద్యార్థులు చొప్పున 15 మంది పోటీ పడగా ,14 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయి ఒక సరికొత్త రికార్డ్ నెలకొల్పారని, వారు రాష్ట్ర స్థాయికి పోటీ పడగా,అందులో ముఇగ్గరు విద్యార్థులు జిల్లా  స్థాయిలో ప్రథమంగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని వారిలో 8 వ తరగతి క్విజ్ విభాఇం నందు  హరికిరణ్ , 9 వ తరగతి క్విజ్ విభాగం నందు షంషీర్, 8 వ తంగతి పోస్టర్  ప్రెజెంటేషన్ విభాగం నందు భాను సాకేత్ ముగ్గురూ ప్రథమ శ్రేణిలో ఎంపికయ్యారు. వీరికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక, ప్రైజ్ మనీ అందుకుంటారని తెలిపారు.    అలాగే ఈ నెల 29,30 తారీఖులలో విజయవాడ లో జరిగే పోటీ పరీక్షల నందు పాల్గొనడానికి అర్హత సాధించారని , ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ,అనుక్షణం వెన్నుదన్నుగా నిలబడే ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయుల సహకారంతోనే ఇది సాధ్యం అయిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో   శ్యామ్ శుభాకర్,గ[illegible]ణిత ఉపాధ్యాయులు ఆంజనేయులు, భౌతిక, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు శివకృష్ణ, గాలయ్య, భాస్కర్ రెడ్డి  తదితర ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ళ వైపు వెళ్లే వాహనాలకు దారి మళ్లింపు




అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్ 10): పట్టణం లోని పోరుమామిళ్ల రోడ్డు లో గల ఖాదర్ వలీ స్వాముల వారి ఉరుసు సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటున్న సందర్భంగా ముందస్తు జాగ్రత్తగా  భక్తులకు ట్రాఫిక్ కు  ఎటువంటి ఇబ్బంది కలగకుండా  పోలీసులు  రూట్ మళ్ళించారు.  ఇరుకైన వన్ వే రోడ్డు కావడం వల్ల బస్సులను, వాహనాలను ఎండిఓ ఆఫీస్ పక్క రోడ్డు నుంచి  పి.ఆర్ కాలనీ  మీదుగా దారి మళ్లించారు. అవసర వాహనాలకు తప్ప మిగిలిన వాహనాలను దారి మళ్ళించారు. వాహనదారులు గమనించాలని పోలీస్ అధికారులు తెలియజేశారు.

# అదాని కంపెనీల అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి



## - సిపిఐ నాయకుల డిమాండ్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 10): అదాని గ్రూప్ కంపెనీల అవినీతిపై సంయుక్త పార్లమెంటరీ సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ పిలుపులో భాగంగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డిటీ శేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆదాని గ్రూపుకంపెనీల అవినీతి తప్పిదాల అశ్రిత పక్షపాత ధోరణిని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మణిపూర్ లో హింసాత్మక పరిస్థితుల పై పార్లమెంటులో చర్చించాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం ఉపసంహ రించుకోవాలన్నారు. అధిక ధరలు అరికట్టాలని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలని డిమాండ్ చేశారు. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టన్ డిస్టిక్ కోర్టులో అదానిపై అవినీతి కేసు నమోదు అయిందన్నారు. విద్యుత్ ఒప్పందాల కోసం అదానీ నాలుగు రాష్ట్రాలలో దాదాపు రూ. 2100 కోట్ల ముడుపులు ఇచ్చి నట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. అత్యధిక భాగం రూ.1750కోట్ల ఆంధ్రప్రదేశ్ గత ప్రభుత్వం హయాం లో ముడుపులుగా ముట్ట చెప్పినట్లు తెలుస్తుందిని అన్నారు.దీని ఫలితంగా 25 సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రజలపై రూ.1,10కోట్ల మేర విద్యుత్ చార్జీల భారం పడుతుందని తెలిపారు. ఈ అంశం పై భవిష్యత్ లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని ప్రకటించారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మన్నె సాంబశివరావు, మొగిలి చిన్న వెంకటేశ్వర్లు, చట్టం వీరయ్య తదితరులు ఉన్నారు.

# మందు పాతర పేలి జవాన్ మృతి



అగ్ని న్యూస్,కంభం(డిసెంబర్ 10):

మండలం లోని రావిపాడు గ్రామానికి చెందిన వరికుంట్ల వెంకట సుబ్బయ్య అనే జవాన్ మందు పాతర పేలి మృతి చెందాడు. 25 వ రాష్ట్రీయ రైపిల్స్ హవల్ధారుగా జమ్మూ కాశ్మీర్ లో విధులు నిర్వహిస్తుండగా మందు పాతర పేలి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. కాగా రావిపాడులో హవాల్దార్ వెంకట సుబ్బయ్య మృతి తో విషాదచాయలు అలుముకున్నాయి.మందు పాతర పేలి జవాన్ మృతి అగ్ని న్యూస్,కంభం(డిసెంబర్ 10): మండలం లోని రావిపాడు గ్రామానికి చెందిన వరికుంట్ల వెంకట సుబ్బయ్య అనే జవాన్ మందు పాతర పేలి మృతి చెందాడు. 25 వ రాష్ట్రీయ రైపిల్స్ హవల్ధారుగా జమ్మూ కాశ్మీర్ లో విధులు నిర్వహిస్తుండగా మందు పాతర పేలి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. కాగా రావిపాడులో హవాల్దార్ వెంకట సుబ్బయ్య మృతి తో విషాదచాయలు అలుముకున్నాయి.



# రైల్వే వంతెన వద్ద రోడ్ ప్రమాదం - యువకుడు మృతి



అగ్ని న్యూస్,మార్కాపురం(డిసెంబర్ 10): మండలం లోని రాయవరం రైల్వే వంతెన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో చిలక యశ్విన్ అనే యువకుడు మృతి చెందాడు. అన్నదమ్ములు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి బోల్తా పడడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. ప్రమాదంలో తమ్ముడు చిలకా యశ్విన్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా అన్నకు తీవ్ర గాయాలయ్యాయి.







# లోన్ యాప్స్ బ్లాక్ మెయిల్.. యువతి ఆత్మహత్యాయత్నం



(అగ్ని ప్రతినిధి,శ్రీశైలం)

అవసరం అప్పులు చేయించింది. అప్పు ఇచ్చే వాళ్ళు లేక పోవడం తో యాప్స్ ద్వారా లోన్ తీసుకుని అవసరం తీర్చుకుంది. అసలు,వడ్డిలు కట్టినా ఇంకా అప్పు కొండలా పేరుకుపోతుంది. ఇక వడ్డీలు కట్టలేనని యువతి చెప్పడం తో, యాప్ లోన్ ఇచ్చిన వాళ్ళు బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించారు. నూడ్ ఫోటోలు నెట్లో పెడతానని హెచ్చరించారు. అంతే ఆ యువతి భయపడి పోయి, ఆత్మహత్యకు ప్రయత్నించింది...వళ్ళంతా దెబ్బలతో ఏదోలా బతికి బయట పడింది....

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కొలకలూరు గ్రామానికి చెందిన బుర్రి వెన్నెల, వయస్సు కు 24 సంవత్సరాబు. ఈమె తండ్రి పేరు నరసింహారావు. ఇంట్లో వాళ్ళ అమ్మ ఆరోగ్యం బాగాలేక పోవడం వల్ల లోన్ యాప్స్ ద్వారా రూ 15 వేలు లోన్ తీసుకుని తీసుకున్నది. ఆ మొత్తానికి 5 రెట్లు ఎక్కువ మొత్తం డబ్బులు చెల్లించినప్పటికీ ఇంకా డబ్బులు కట్టాలని, కట్టకపోతే లోన్ యాప్స్ వాళ్ళు ఆమె వ్యక్తిగత ఫొటోస్, వీడియోస్ ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తామని బెదిరించడం ప్రారంభించారు. ఆ వేధింపులు తట్టుకోలేక చనిపోవాలనే ఉద్దేశంతో సదరు యువతి శ్రీశైలం వచ్చి శిఖరం దగ్గర లోని 20 అడుగుల ఎత్తుగల ఫారెస్ట్ ఫెన్సింగ్ గోడ నుంచి కిందికి దూకింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీశైలం వన్ టౌన్ సిఐ ప్రసాద్ రావు, వారి సిబ్బంది రవికుమార్, వెంకటనారాయణ, నాగవేణి, శివ మహీంద్రరెడ్డి, రఘునాధుడు, రాజేంద్ర కుమార్, ప్రసాద్, లాల్యా లతో పాటు వెళ్లి రాత్రి అంతా అడివి లో గాలింపులు చేపట్టినా ప్రయోజనం లేకుండా పోయింది. మళ్లీ వేకువ జాము నుంచి ఆమె కోసం అడివి లో గాలింపులు చేపట్టి అతి కష్టం మీద బుర్రి వెన్నెల ను కనిపెట్టి అడవి నుండి బయటకు తీసుకుని వచ్చి, ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దెబ్బలతో ఉన్న ఆమెను శ్రీశైలం దేవస్థానం హాస్పిటల్ నందు చికిత్స ఇప్పించి, క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. లోన్ యాప్స్, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని, అప్రమత్తంగా ఉండాలని సిఐ ప్రసాద్ రావు హితవు పలికారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న జాతీయ జర్నలిస్టులు



(అగ్ని ప్రతినిధి,విజయవాడ)

జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ యు జె ) ప్రతినిధులు మంగళవారం సాయంత్రం ప్రపంచ ఇలవేల్పు అయిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ , ఇన్చార్జి ఈవో శ్రీ ఎం రత్న రాజు నేతృత్వంలో మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. దేశం లోని 18 రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులకు రత్నరాజు ఆలయ విశిష్టతను వివరించి, ప్రసాదాలు అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ లోనే కాక దేశంలో శక్తివంతమైన దేవతగా గుర్తింపు పొందిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉంటాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు రాస్ బిహారి, ప్రధాన కార్యదర్శి మనోజ్ తివారి, ఉపాధ్యక్షులు శివకుమార్, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి విఎస్ఆర్ పున్నంరాజు, ప్రధాన కార్యదర్శి యుగంధర్, ఉపాధ్యక్షులు దగ్గుమాటి వెంకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)